

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 16 జూన్ 2025 పేజీలు : 04

## మంత్రి నారా లోకేష్ విసిరిన సవాల్‌ను స్వీకరించలేక పారిపోయారు

- మీరా తల్లికి వందనం, మంత్రి లోకేష్ గురించి మాట్లాడేది
- వైసిపి విమర్శలపై ఎమ్మెల్యే దగ్గుపాటి ఆగ్రహం

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 15 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుంటే దాన్ని జీర్ణించుకోలేక వైసిపి నాయకులు ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లికి వందనం విషయంలో మంత్రి నారా లోకేష్‌పై చేస్తున్న విమర్శలపై ఆయన తీవ్రంగా స్పందించారు. తల్లికి వందనం పథకానికి సంబంధించి గత ప్రభుత్వం ఏ నిబంధనలైతే అమలు చేసిందో, అవే నిబంధనలను తాము కూడా పాటిస్తున్నామన్నారు. "తల్లికి వందనం" పథకం కింద 67.27 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో 8,745 కోట్లను జమ చేసిందన్నారు. మీ ప్రభుత్వ హయాంలో ఇంట్లో ఎంత మంది పిల్లలున్నా.. అందరికీ తల్లికి వందనం ఇస్తామని చెప్పి మోసం చేసిన సంగతి ప్రజలు మర్చిపోలేదన్నారు. అప్పట్లో చాలా మందికి కోతలు విధించి ఏదో అందరికీ ఇస్తున్నట్టు గొప్పలు చెప్పుకున్నారన్నారు. ఈ పథకంపై కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక హక్కు మీకు లేదన్నారు. గతంలో పాఠశాల నిర్వహణ, అభివృద్ధి కోసం ప్రతి విద్యార్థి నుండి 2 వేల రూపాయలు తీసుకున్నారని అసలు ఆ డబ్బు ఏమైందో కూడా సమాధానం చెప్పాలన్నారు. తాము ముందే చెప్పినట్టుగా ఆ 2 వేలు దేనికి ఖర్చు చేస్తున్నామనేది మంత్రి లోకేష్ చాలా స్పష్టంగా చెప్పారన్నారు. అయితే దాన్ని ఆయన ఖాతాలోకి వేసుకుంటున్నారని ఏ విధంగా ఆరోపణలు చేస్తారన్నారు. అసలు దీనికి మీ వద్ద ఏమైనా ఆధారాలు వున్నాయా అని నిలదీశారు. 24 గంటల్లో దీనికి సమాధానం చెప్పమ ంటే వైసిపి నాయకులంతా పారి పోయారన్నారు. ఖచ్చితంగా దీనిపై న్యాయపరంగా ముందుకెళతామని హెచ్చరించారు. ఇప్పటికైనా మీ తప్పు ఒప్పుకుని క్షమాపణ చెప్పాలని వైసిపి నాయకులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్




అనుమతులు లేకుండా ధర్నాలు రాస్తారోకోలు చేపట్టరాదు : జిల్లా ఎస్పీ

రాత్రివేళ జిల్లాలో పోలీసుల పటిష్ట భద్రతా చర్యలు

జగన్ అంటే నమ్మకం - చంద్రబాబు అంటే మోసం

పుస్తకావిష్కరణ

పెన్నా నది పరివాహ ప్రాంతంలో విచ్చలవిడిగా ఇసుక అక్రమ రవాణా

4 >>




## ప్రతి ఒక్కరూ రోజు యోగాను సాధన చేయాలి

-జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్
-శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయం వద్ద నిర్వహించిన యోగాంధ్రలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



యోగాలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



యోగాసానాలు వేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు




కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్



స్వామివారి దర్శనానికి వెళుతున్న కలెక్టర్



కలెక్టర్‌కు స్వామివారి చిత్రపటం అందచేస్తున్న ఆలయ ఇఒ, అర్చకులు

**తాడిపత్రిటౌన్, జూన్ 15 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని ప్రసిద్ధ శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయం వద్ద ఆదివారం ఉదయం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, తదితరులు పాల్గొనగా వారిచేత యోగా గురువులు యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాడిపత్రి పట్టణంలోని శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయం వద్ద దాదాపు 500 మంది ప్రజలు, రోటరీ క్లబ్ సభ్యులు, విద్యార్థులు, ఆయా శాఖల అధికారులు, తదితరులతో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఆలయం వద్ద చక్కటి వాతావరణంలో యోగా చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ రోజు యోగాను సాధన చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. అనంతరం అందరి చేత యోగ ప్రతిజ్ఞ చేయించారు. తదనంతరం జిల్లా కలెక్టర్ శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఆలయ ఇతిహాసం గురించి అడిగి తెలుసుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ముందుగా జిల్లా కలెక్టర్‌కు ఆలయ అర్చకులు, ఇఒ రామాంజనేయులు ఘనంగా స్వాగతం పలికారు. పూజల అనంతరం జిల్లా కలెక్టర్‌కు స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలను అర్చకులు అందచేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్‌ఓ డాక్టర్ ఈబి.దేవి, ఆర్డీఒ కేశవనాయుడు, జిల్లా టూరిజం అధికారి జయకుమార్‌బాబు, ఐఅండ్‌పిఆర్ డిఐపిఆర్‌ఓ గురుస్వామిశెట్టి, వివేకానంద యోగ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, ఆర్ట్స్ కాలేజ్ వివేకానంద యోగా సెంటర్ యోగగురువు వై.ఆంజనేయులు, తాడిపత్రి మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ, వైస్ చైర్మన్లు తలారి అరుణ, షెక్షావల్లి, కౌన్సిలర్ రంగనాథరెడ్డి, భూమా నాగరాగిణి, ఆలయ ఇఒ రామాంజనేయులు, పట్టణ ప్రజలు, రోటరీక్లబ్ సభ్యులు, విద్యార్థులు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు,

## టీచర్ల బదిలీలు ముగిశాయి న- అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు మొదలయ్యాయి

- ఇప్పటికే అలాంటి టీచర్లపై పదుల సంఖ్యలో డీఈవోకు ఫిర్యాదు - ప్రత్యేక టీం ద్వారా ఫిర్యాదులు పరిశీలన




**అనంతపురం న్యూటౌన్, జూన్ 15 ప్రభాతవార్త**

గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న టీచర్ల బదిలీల ప్రక్రియ ఆదివారం ముగిసింది. ఇక బదిలీల్లో స్పౌజ్ దుర్వినియోగం, ఓల్డ్ స్టేషన్ పాయింట్లు ఎక్కువ వేసుకోవడం, ప్రిఫరెన్సియల్, పీహెచ్, స్కాచ్ సర్టిఫికెట్లతో అక్రమాలకు పాల్పడిన టీచర్లపై సోమవారం నుండి శాఖపరమైన చర్యలు తీసుకోవడానికి జిల్లా విద్యాశాఖ సిద్ధమైంది.

ఉమ్మడి అనంతపురం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గ్రేడ్-2 హెచ్ఎం పదోన్నతులు, స్కూల్ అసిస్టెంట్, పీఎస్‌హెచ్ పదోన్నతులు, బదిలీల ప్రక్రియను మొదట శారద బాలికల నగరపాలక ఉన్నత పాఠశాలలో జరిగాయి. ఆ తర్వాత ఎస్జీటీలకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తూ వరుస ఆందోళనలు చేయడంతో ప్రభుత్వం స్పందించి మంగళవారం నుండి నగర శివారు ఆర్డీటీ ఆడిటోరియంలో కౌన్సిలింగ్ ప్రక్రియను ప్రారంభించారు. ఆదివారం ఆఖరి రోజు సెయింట్ విన్సెంట్ డిపాల్ స్కూల్లో కౌన్సిలింగ్ నిర్వహించారు. జిల్లా అబ్జర్వర్ సుబ్బారావు, డీఈవోలు ప్రసాద్ బాబు, కిష్టప్ప ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ ప్రశాంతంగా, పకడ్బందీగా నిర్వహించారు. ఆర్జేడీ శామ్యూల్ కూడా రెండు రోజులు ఇక్కడే ఉంటూ ప్రక్రియను పర్యవేక్షించారు. ఇలా డీవైఈవోలు, ఎంఈవోలు, విద్యాశాఖ ఐటి సెల్ సిబ్బంది, కార్యాలయం సిబ్బంది అందరూ కలిసి కట్టుగా పనిచేసి ఉపాధ్యాయ సంఘాల సహకారంతో ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు.

### ఇక అక్రమాలకు పాల్పడిన టీచర్లపై చర్యలు షురూ:

అమరాపురం మండలం వలస హెచ్ఎంగా చంద్రమౌళి పనిచేస్తున్నారు. కానీ భార్య విజయ స్పౌజ్ వినియోగించి రామగిరి మండలం కుంటిమిద్ది పాఠశాలకు బదిలీ అయ్యి స్పౌజ్‌ను దుర్వినియోగం చేసింది. అలాగే ఎస్జీటీ టీచర్ వి.రాధ స్పౌజ్ వినియోగించి గోరంట్ల మండలంలోని మల్లపల్లి ఎంపీపీఎస్‌కు బదిలీ అయ్యారు. ఆమె భర్త సోమందేపల్లి మండలం చల్లపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో పనిచేస్తున్నారు. ఇలా స్పౌజ్‌ను దుర్వినియోగం చేశారు. అలాగే టీచర్ సుధాకర్ స్పౌజ్ వినియోగించి పామిడి మండలానికి బదిలీ అయ్యారు. కానీ ఆయన భార్య ధర్మవరం మున్సిపాలిటీలో పనిచేస్తున్నారు. ఆయన స్పౌజ్ పనిచేసే మండలంలో ఖాళీలు లేకపోతే చుట్టు ప్రక్కల మండలంలో ఆప్షన్ ఇచ్చుకోవాలి. కానీ జిల్లా దాటి పామిడి మండలానికి బదిలీ అయ్యి స్పౌజ్‌ను దుర్వినియోగం చేశారు. అలాగే విడపనకల్లు మండలం చీకలగుర్కి పాఠశాలలో పనిచేస్తున్న ఫిజికల్ సైన్స్ టీచర్ నిమ్మల శ్రీనివాసులు స్పౌజ్ పాయింట్లుతో బుక్కరాయసముద్రం మండలంలోని కొర్రపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యారు. ఆయన భార్య నార్పల పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తుంది.ఆ మండలంలో పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ ఆయన బికెఎస్ మండలం కొర్రపాడు ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యి స్పౌజ్‌ను దుర్వినియోగం చేశారు. అంతే కాకుండా గణితం స్కూల్ అసిస్టెంట్ రమాదేవి స్పౌజ్ పాయింట్లు వినియోగించి బ్రహ్మసముద్రం మండలం భైరవసముద్రం ఎంపీపీఎస్‌కు పీఎస్ హెచ్ఎంగా బదిలీ అయ్యారు. ఆమె భర్త వెంకటరమణ శ్రీ సత్యసాయి జిల్లా బుక్కపట్నం మండలం పాముదుర్తి జెడ్పీహెచ్ఎస్‌లో టీచర్‌గా పనిచేస్తున్నారు. అంతే కాకుండా కదిరిలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ పి.ఉషారాణి స్పౌజ్ వినియోగించి తనకల్లుకు బదిలీ అయ్యారు. ఆమె భర్త విశ్వనాథ్ సోమందేపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో పనిచేస్తున్నారు. ఆమెకు హిందూపురం గర్ల్స్ హైస్కూల్లో ప్రస్తుతం కూడా పోస్టు ఖాళీగా ఉన్నప్పటికీ తనకల్లుకు బదిలీ అయ్యి స్పౌజ్‌ను దుర్వినియోగంకు పాల్పడింది. అలాగే అమడగూరు మండలం పూలకుంటపల్లి ఎంపీపీఎస్‌లో పనిచేస్తున్న టీచర్ కె.షబ్రీనా ఖాన్, హిందూపురం మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఎస్జీటీ టీచర్ ఎస్.కె.రఫీక 2019 బదిలీల్లో స్పౌజ్ వినియోగించి తిరిగి ప్రస్తుత బదిలీల్లో కూడా స్పౌజ్ వినియోగించి బదిలీకి దరఖాస్తు చేసుకున్నారు. అలాగే హవళిగి జెడ్పీహెచ్ఎస్‌లో పనిచేస్తున్న టీచర్ సి.వెంకటలక్ష్మి భర్త చిగిచెర్ల జెడ్పీహెచ్ఎస్‌లో పనిచేస్తూ గత నెల 31న రిటైర్డ్ అయ్యారు. కానీ ఆయన భార్య స్పౌజ్ పాయింట్లుతో దగ్గర స్థానాలకు దరఖాస్తు చేసుకోవడం జరిగింది.

### ఓల్డ్ స్టేషన్ పాయింట్లుతో కూడా అక్రమాలు :

బత్తలపల్లి మండలం మాల్యవంతంలో పనిచేస్తున్న టీచర్ బి.రాజేశ్వరి 2021లో బదిలీ అయ్యారు. ప్రస్తుతం పోస్టు పోవడంతో ఆమెకు 14.75 పాయింట్లు రావాల్సి ఉంటే 24 పాయింట్లు వేసుకొని బదిలీకి దరఖాస్తు చేసుకున్నారు. అలాగే నార్పల మండలం ముగె తిమ్మంపల్లి ఎంపీపీఎస్‌లో పనిచేస్తున్న టీచర్ కె.సుంకన్న కూడా 36 పాయింట్లుకు బదులు 38 పాయింట్లు వేసుకున్నారు. నార్పల మండలం జంగంరెడ్డిపల్లి ఎంపీపీఎస్‌లో పనిచేస్తున్న టీచర్ బి.కుల్లాయి బాబు 36 పాయింట్లుకు గాను 38 పాయింట్లు వేసుకున్నారు. అలాగే ఉరవకొండ మండలం పెద్ద కౌకుంట్ల ఎంపీపీఎస్‌లో పనిచేస్తున్న టీచర్ బి.జి.ప్రమీల 13 పాయింట్లకు 31 పాయింట్లు వేసుకున్నారు. హిందూపురం పట్టణం వీవర్స్ కాలనీలోని ఎంపీపీఎస్‌లో పనిచేస్తున్న టీచర్ సి.ఎస్.ఎం.ఆసిఫ్ 14 పాయింట్లకు 22 పాయింట్లు వేసుకొని బదిలీల్లో దరగ్గ స్థానాలకు వెళ్లడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇలా దాదాపు 40 మంది టీచర్లు అక్రమంగా పాయింట్లు ఎక్కువ వేసుకొని బదిలీలో లబ్ధి పొందడానికి ప్రయత్నాలు చేశారని డీఈవోకు ఫిర్యాదు వచ్చింది. ఇలా బదిలీల్లో అక్రమాలకు పాల్పడిన అన్ని క్యాటగిరీల్లోని పలువురు టీచర్లపై పదుల సంఖ్యలో ఫిర్యాదులు వచ్చాయి. పత్రికల ద్వారా కూడా చాలా అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. వీటిని జిల్లా విద్యాశాఖ కార్యాలయం అధికారులు ప్రత్యేక టీంగా ఏర్పడి సోమవారం నుండి పరిశీలన ప్రక్రియను ప్రారంభించి తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నారు. అయితే విద్యాశాఖ బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకుంటాదన్నది ఉపాధ్యాయుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

### ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాం: డీఈవో ఎం.ప్రసాద్ బాబు

టీచర్ల బదిలీల్లో చాలా మంది టీచర్లపై ఫిర్యాదులు వచ్చాయి. అలాగే పత్రికల్లో వచ్చిన కథనాలపై కూడా ఒక టీం ద్వారా పరిశీలన చేయించి తప్పుచేసిన టీచర్లపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాం. టీచర్ల బదిలీల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించడానికి సహకరించి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు.







వార్త దినపత్రికకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...

చంద్రశేఖర్, MEO
పరమేశ్వర్ రెడ్డి, MEO 2
నరేంద్ర, మండల ఇంజనీర్
డాక్టర్ లోకేష్

సుప్రజ, హౌసింగ్ AE
రాజమని, ఐసీడీఎస్ సూపర్‌వైజర్
సుప్రజ రెడ్డి, RWS JE
ముత్యాలప్ప, IKP APM






02ATP15_02ATP15.qxd 15-06-2025 PM 11:32 Page 1



## కౌన్సిల్ మీట్ ఎందుకు నిర్వహించడం లేదు

- అధికార టీడీపీ పై వైసీపీ ఆగ్రహం



సమీక్ష నిర్వహిస్తున్న వేణురెడ్డి

**హిందూపురం జూన్ 15 ప్రభాతవార్త**

కొన్ని నెలలుగా మున్సిపల్ కౌన్సిల్ మీట్ నిర్వహించకుండా ప్రజా సమస్యలపై అధికార పార్టీ నిర్లక్ష్యం వహిస్తోందని విపక్ష వైసిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైయస్ఆర్సీపీ నియోజకవర్గ ఇన్చార్జి దీపిక కార్యాలయంలో ఆదివారం పార్టీ నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమీక్ష సమావేశానికి వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు హాజరయ్యారు. వైసీపీకి చెందిన మున్సిపల్ వైస్ చైర్మన్ పై అవిశ్వాసం పెట్టిన అధికార టిడిపికి చేదు అనుభవం ఎదురు కావడంతో అందులోంచి ఇంకా వారు బయటపడలేదని అన్నారు. ఏదో కారణం చెబుతూ మూడు నెలలుగా కౌన్సిల్ సమావేశం నిర్వహించకపోవడంతో ప్రజా సమస్యల పరిష్కారంపై చర్చ, తదుపరి చర్యలు లేకుండా పోయాయి అన్నారు. ప్రజలు ఎన్నుకున్న వార్డు లో సమస్యల పరిష్కారానికి నిర్మాణాత్మకంగా పనిచేయాలని వేణురెడ్డి ఈ సందర్భంగా సూచించారు. ఇదే ఐక్యతతో రాజీ లేని పోరాటం చేయాలని అన్నారు. సమావేశంలో కౌన్సిల్ విపక్ష నాయకులు ఆసిఫ్, కౌన్సిలర్లు మద్దన జయప్ప, శివకుమార్, వెంకట నాగేంద్రబాబు, షాజియాబాను, రోషన్, మొదలవారు పాల్గొన్నారు.

## బెల్టుపై కదం తొక్కిన మహిళలు

-పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న మహిళలు

**హిందూపురం టౌన్ జూన్ 15 ప్రభాతవార్త**

హిందూపురం మున్సిపాలిటీ పరిధిలో ముదిరెడ్డిపల్లిలోని లక్ష్మీనగర్లో అనధికార బెల్ట్ షాపు నిర్వహిస్తుండడంపై ఆదివారం మహిళలు కదం తొక్కారు. మేరకు ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో స్థానిక మహిళలు ఎస్సై కళావతికి ఫిర్యాదు చేశారు. అక్కడ బెల్టు షాపు నిర్వహిస్తుండడంతో మందుబాబులు అసభ్యకరంగా మాట్లాడుతూ ఇబ్బంది కలిగిస్తున్నారని మహిళలు వాపోయారు. ఇళ్ల మధ్యలో మద్యం షాపు నిర్వహిస్తుండడంతో ఉండడానికి చాలా ఇబ్బందికరంగా ఉందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వీధిలో సాయంకాల సమయంలో వాకింగ్ చేసుకునేవారని ఇప్పుడు వీధి అంతా తాగడబోతులతో నిండిపోయిందని ఎంతో మహిళలు బయటకు రావడానికి భయపడుతున్నారని అన్నారు. ఇదే విషయంపై సదరు వ్యక్తిని ఖాళీ చేయించాలని ఇంటి యజమానికి ఫిర్యాదు చేయగా తనకు కాలనీవాసులంతా అద్ద చెల్లిస్తే ఖాళీ చేయిస్తానని అన్నారని తెలిపారు. పట్టణ వ్యాప్తంగా పలుచోట్ల బెల్ట్ షాపులు నిర్వహిస్తూ జేబులు నింపుకుంటున్నారు, ఎక్కడ చూసినా మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. దీంతో స్థానిక మహిళలు చిన్నపిల్లలు ఇబ్బందులకు గురవుతున్నారు.

## ఇల్లూరి భవన్లో బిజెపి వికసిత్ భారత్ సంకల్ప సభ




కార్యక్రమంలో మాట్లాడుతున్న చిరంజీవిరెడ్డి

**గుంతకల్లు, జూన్ 15 ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ అధికారం చేపట్టి 11 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం పట్టణంలోని ఇల్లూరి లక్ష్మినారాయణ భవన్లో వికసిత్ భారత్ సంకల్ప సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా మాజీ పార్లమెంట్ కన్వీనర్ చిరంజీవిరెడ్డి హాజరై మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోడి నాయకత్వంలో దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సుపరిపాలన అందుతోందన్నారు. 11 ఏళ్లలో పేద ప్రజల సంక్షేమంతో పాటు, దేశం ఎంతో ప్రగతిని సాధించిందన్నారు. మోడీ దూర దృష్టితో భారతదేశం అభివృద్ధి చెందుతున్న ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎదిగిందని కొనియాడారు. ప్రధానంగా రాష్ట్రానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ అభివృద్ధికి సహకరిస్తున్న మోడీకి ప్రత్యేక ధన్యవాదాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇన్చార్జ్ రంగరాజు, పట్టణ అధ్యక్షులు వడ్డే రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు కొలిమి రామాంజనేయులు, సీనియర్ నాయకులు పసుపుల హరిహరనాథ్, నాయకులు వాసం రవిబాబు, అశోక్కుమార్, వెంకట రాఘవ దాసరి, పురందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారికి మరమ్మత్తులు



రోడ్డు చదును చేస్తున్న దృశ్యం

**గుత్తి, జూన్ 15 ప్రభాతవార్త**

గుత్తి పట్టణంలోని ఎన్హెచ్ 7 రహదారి నుండి బిసి కాలనీకి వెళ్లే అప్రోచ్ రోడ్డుకు మరమ్మతు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కాలనీ టిడిపి ఇంచార్జ రామకృష్ణ ఆధ్వర్యంలో ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలించి జెసిబితో చదును చేయించారు. గతంలో మూడు దఫాలుగా రోడ్డు నిర్మాణానికి నిధులు విడుదలైనప్పటికీ నిర్మాణాలకు నోచుకోలేదు. ప్రస్తుతం తాత్కాలికంగా ఈ మరమ్మతు చర్యలను చేపట్టారు.

## ఘనంగా ప్రజాకవి శ్రీశ్రీ వర్ధంతి వేడుకలు

**గుత్తి, జూన్ 15 ప్రభాతవార్త**

గుత్తిలోని పెన్షనర్ల సంఘం కార్యాలయంలో ఆదివారం ప్రజాకవి శ్రీరంగం శ్రీనివాసరావు 42వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కుల్లాయి బాబు, రామ్మోహన్, స్వర్ణాంబ, నారాయణరెడ్డి, వెంకటేష్, చెన్నారెడ్డి, షెక్షావలి, నారాయణశెట్టి, తదితరులు పాల్గొన్నారు.




శ్రీశ్రీకి నివాళులర్పిస్తున్న దృశ్యం

## రాష్ట్రాన్ని ఏడాదిలోని భ్రష్టు పట్టించిన చంద్రబాబు ప్రభుత్వం

- రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో కూటమి నేతలు చేసిన అన్ని ఇన్ని కావు..!



ఐదు కోట్ల మంది రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు బుక్ ఆవిష్కరణ చేస్తున్న జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్,

**మడకశిర టౌన్ జూన్ 15 ప్రభాతవార్త**

ఏడాది వ్యవధిలో అన్ని వర్గాల ప్రజలకి చంద్రబాబు వెన్నుపోటు పొడిచి రాష్ట్రాన్ని ఎలా అధోగతి పాలు చేశాడో వివరించారు, సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గంలోని వైయస్సార్ సర్కిల్ నందు వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ్ ,హిందూపురం పార్లమెంట్ ఇన్చార్జి రమేష్ రెడ్డి , మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప చేతుల మీదుగా ఐదు కోట్ల మంది రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు బుక్ ఆవిష్కరణ చేశారు. ఆదివారం సాయంత్రం విలేకరుల సమావేశంలో వైసిపి పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ :ఈ కూటమి ప్రభుత్వం సంవత్సరం వ్యవధి లోనే పరిపాలనపై జగన్ అంటే నమ్మకం బాబు అంటే మోసం అనే పుస్తకాన్ని ఆవిష్కరించమన్నారు. ఈ బుక్ డిజిటల్ కాపీ కోసం ఈ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసుకోవాలని ప్రతి ఒక్కరికి ఉషాశ్రీచరణ్ తెలిపారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో వజ్రభాస్కర్ రెడ్డి.మడకశిర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యేలు. కుంచెకిగ వక్కలుగా రాష్ట్ర సాధికార ప్రతినిధి రంగే గౌడ్. వైసిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆనందంగా రెడ్డి. జడ్పిటిసి నరసింహమూర్తి. మండల కన్వీనర్ రామిరెడ్డి. బాల్ రెడ్డి.శేషు. గౌడన్నపల్లి నరసింహ. పిడిపల్లి రంగనాథ్. ప్రజాప్రతినిధులు.నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. నాయకులు.కార్యకర్తలు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గుత్తి ఆర్టీసి బస్టాండ్ తనిఖీ

-బస్సు సౌకర్యం కల్పించాలని ఆదేశం



ఆర్టీసి బస్టాండ్ ప్రాంగణాన్ని తనిఖీ చేస్తున్న దృశ్యం

**గుత్తి, జూన్ 15 ప్రభాతవార్త**

పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్, డిపోను ఆదివారం కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడుయాదవ్, ,ఆర్టీసి రీజనల్ చైర్మన్ పూల నాగరాజులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు డిపోతో పాటు బస్టాండ్ పరిసరాలను పరిశీలించారు. పామిడి మండలం కట్టకిందపల్లి గ్రామం నుండి విద్యార్థులు 90 మందికిపైగా పామిడికి వెళుతున్నారని తమకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆ గ్రామస్తులు కోరారు. అదేవిధంగా గుంతకల్లు పట్టణం నుండి దేగులపాడు గ్రామానికి బస్సు సౌకర్యాలు కల్పించాలని ఉపాధ్యాయులు కోరారు. స్పందించిన వారు తగు చర్యలు తీసుకుని బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆర్టీసి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ టిడిపి కన్వీనర్ నరేంద్రచౌదరి, తెలుగు యువత కన్వీనర్ సుధాకర్నాయుడు, బిజెపి పట్టణ కన్వీనర్ బాలకృష్ణ, పవన్కుమార్యాదవ్, రామాంజి ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యోగాంధ్ర పోటీలకు గుత్తి వాసులు ఎంపిక



ఎంపికైన వారిని అభినందిస్తున్న దృశ్యం

**గుత్తి, జూన్ 15 ప్రభాతవార్త**

రాష్ట్రస్థాయిలో జరగనున్న యోగాంధ్ర పోటీలకు గుత్తికి చెందిన ఇరువురు ఎంపికయ్యారని మున్సిపల్ కమీషనర్ జబ్బార్మియా తెలిపారు. యోగ పెయింటింగ్ విభాగంలో కె.సుశీల, షార్ట్ ఫిలిం విభాగంలో విజయభాస్కర్చౌదరి ఎంపికయ్యారని ఆయన తెలిపారు. వీరు 16వ తేదీ నుండి మూడు రోజుల పాటు విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి యోగాంధ్ర పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తారని ఆయన వివరించారు. వీరిని పలువురు అభినందించారు.

## ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుంది




ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందచేస్తున్న దృశ్యం

**గుంతకల్లు, జూన్ 15 ప్రభాతవార్త**

మహిళల ఆత్మరక్షణకు కరాటే ఎంతగానో దోహదపడుతుందని ప్రముఖ వైద్యులు మంజూరు అన్నారు. ఆదివారం ఏఎస్ గోజు రియు కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కలర్ బెల్ట్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విజేతలకు ప్రశంశాపత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వైద్యులు మంజూరు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలకు కరాటే చాలా అవసరమన్నారు. కరాటే నేర్చుకోవడం వల్ల క్రమశిక్షణ, ఆత్మస్థైర్యం, శారీరక, మానసిక దృఢత్వం కలిగి వుంటారని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరిప్రసాద్యాదవ్, మేస్త్రి దొడ్డప్ప, మణికంఠ భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు విశ్వనాథచౌదరి, కరాటే అకాడమీ ఆల్ ఇండియా చీఫ్ టెక్నికల్ డైరెక్టర్ అల్తాఫ్పాషా, ఇన్స్పెక్టర్ ఫైరోజ్, అకాడమీ ఇన్చార్జ్ దినేష్ పాల్గొన్నారు.

## రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

**కొత్తచెరువు జూన్ 15 ప్రభాతవార్త**

కొత్తచెరువు యుపిఎస్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉన్న రౌడీ షీటర్ లను ఆదివారం పోలీస్ స్టేషన్ కి పిలిపించి గతంలో వారి పైన వివిధ కేసులు నమోదు కావడం జరిగింది ఇప్పుడు మీరు సమాజంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు గుట్కా పేకాట వివిధ రకాల గొడవలు మహిళలపై వేధింపులు తదితర వాటి జోలికి వెళ్లకూడదని మంచి ప్రవర్తనతో మెలగాలని కొత్తచెరువు అప్గ్రేడ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి మారుతి శంకర్ వారికి హెచ్చరించారు.



రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న సిఐ జిఎం శంకర్

## సేవ్ ఆర్డిటి పాదయాత్రకు మద్దతిచ్చిన మాజీ మంత్రి రఘువీరారెడ్డి



ఆర్డిటి లబ్ధిదారులతో ప్రజలతో చర్చ చేస్తున్న రఘువీరారెడ్డి

**కళ్యాణదుర్గం రూరల్ జోన్ 15 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం మండలం బాల వెంకటాపురం గ్రామంలో ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ కోసం ఆర్డిటి పరిరక్షణ పాదయాత్ర చేపట్టిన వైఎస్ఆర్సిపి సమన్వయకర్త తలారి రంగయ్య చేపట్టిన పాదయాత్రలో సంఘీభావం తెలుపుతూ వైసిపి సమన్వయకర్త తలారి రంగయ్య తో పాటు అడుగులో అడుగు వేయడానికి సి డబ్ల్యూ సి మెంబర్ మాజీ ఆంధ్ర ప్రదేశ్ మంత్రి వర్యులు రఘువీరారెడ్డి ఆదివారం రోజున పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపారు బాల వెంకటాపురం గ్రామంలో ఆర్డిటి లబ్దిదారులు మమేకమై గ్రామస్తులతో చర్చించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్ డి టి సంస్థ 40 సంవత్సరాలుగా అనంతపురం జిల్లా ప్రజలకు విద్యా వైద్యం అందిస్తూ జిల్లాకు ఎంతో సేవ చేసిందని అలాంటి సంస్థకు కష్టం వస్తే జిల్లా ప్రజలంతా ఏకమై పార్టీలకు అతీతంగా ఆర్డిటిని కాపాడుకుందాం అని తెలిపారు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతల దృష్టికి తీసుకెళ్ళి, కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి ఆర్ డి టి సంస్థను కాపాడేలా తన వంతు కృషి చేస్తా అని దూరం అవుతుందనే బాధతో కంటతడి పెట్టకండని లబ్దిదారులకు సూచన ఆర్డిటి సంస్థను ప్రారంభించే ముందు ఆ సంస్థ వ్యవస్థాపకులు,దివంగత మహానేత పాదర్ పెర్రెర్ కళ్యాణదుర్గం ప్రాంతంలో ఉన్న అప్పటి బెలుగుప్ప మండలం గొంచితండా గ్రామం నుండి నాడు పాదయాత్ర చేసి ,కరువును అంచనా వేసి స్థాపించారు. ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ ప్రకారం విదేశీ నిధులను రాబట్టడానికి కేంద్రం పై ఒత్తిడి తేవడానికై,ప్రజలను చైతన్యం చేయుట కోసం నేడు అదే గ్రామం నుండి తలారి రంగయ్య చేపట్టిన పాద యాత్ర కార్యక్రమం చరిత్రాత్మకం అనీ కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న మునుపు బాల వెంకటాపురం గ్రామస్తులు మాజీ మంత్రి రఘువీరా రెడ్డికి పూలమాలలు శాలవాతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు వివిధ పార్టీల వారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నూతన సీఐని కలసిన బిజెపి నాయకులు



సీఐ జిఎం శంకర్ ని సత్కరిస్తున్న బిజెపి నాయకులు దృశ్యం

**కొత్తచెరువు జూన్ 15 ప్రభాతవార్త**

కొత్తచెరువు అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జిఎం శంకర్ ఈ నెల ఏడో తేదీన సిఐగా ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆదివారం బిజెపి మండల నాయకులు కార్యకర్తలు నూతన సీఐ జిఎం శంకర్ ను మర్యాదపూర్వకంగా కలసి ఆయనకు పూలమాల లు వేసి దుశ్యాలవాలతో సత్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నాయకులు మాట్లాడుతూసర్కిల్ పరిధిలో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు ఆయన స్పందించి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల కన్వీనర్ గంగానాయుడు అసెంబ్లీ కో కన్వీనర్ శేషాద్రి నాయుడు జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ దివ్య తేజ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్ నాయుడు సిమెంట్ రవి ప్రసాద్ ,బాబు దివాకర్ టైలర్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మండల కన్వీనర్కు జన్మదిన వేడుకలు



కన్వీనర్ పోతులయ్యకు కేక్ తినిపిస్తున్న పరిటాల శ్రీరామ్

**కనగానపల్లి జూన్ 15 ప్రభాతవార్త**

ఆదివారం టిడిపి మండల కన్వీనర్ యాతం పోతులయ్య పుట్టినరోజు సందర్భంగా ధర్మవరం నియోజవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ యాతం పోతులయ్యకు కేకు తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భాస్కర్, క్లస్టర్ ఇంచార్జ్ బిల్లే దామోదర్, అనిత టిడిపి మండల నాయకులు పాల్గొన్నారు

## ఆవును తప్పించబోయి రైతు మృతి

**కనగానపల్లి జూన్ 15 ప్రభాతవార్త**



విద్యుత్ షాక్ గురై మృతి చెందిన ఎర్రప్ప

ఆదివారం మండలంలోని చెన్నే కోట గ్రామానికి చెందిన ఎర్రప్ప 60 సం, విద్యుత్ షాక్ గురై మృతి చెందాడు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు మృతుడు ఎర్రప్ప గ్రామంలోని ఒక పొలంలో తన ఆవులు మేపుతూ ఉండగా, ఒక ఆవు అక్కడే ఉన్న కరెంటు ఫోల్ వద్ద కరెంటు వైర్ కి తగిలి కరెంట్ షాక్ గురి కాగా ఆ ఆవును కరెంట్ షాక్ నుండి తప్పించే క్రమంలో ఎర్రప్ప కరెంట్ షాక్ గురై చనిపోయాడు. మృతుడు వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మృతుడికి భార్య లక్ష్మీదేవి, తోపాటు ఒక కొడుకు, ముగ్గురు కూతుర్లు ఉన్నారు.పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకున్నారు.

## గొర్రెలు మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు

**బ్రహ్మసముద్రం జూన్ 15 ప్రభాతవార్త**

సోమవారం నుండి బ్రహ్మసముద్రం మండలంలో ప్రతి పంచాయతీ మరియు ప్రతి గ్రామమునందు ఉన్న గొర్రెలు మరియు మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులు త్రాగించడం జరుగుతుందని ఈ కార్యక్రమం 16 -06-25 నుండి 15-07-25 ఒక నెలపాటు పశుసంవర్ధక శాఖ సిబ్బంది రెండు టీమ్స్ గా మీ గ్రామానికి ఉదయం 7 గంటలకు చేరుకొని ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని కావున అందరూ మీయొక్క సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకొని వెళ్లవలసిందిగా పశుసంవర్ధక శాఖ డాక్టర్ నవీన్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా బొమ్మగాని పల్లె మరియు గోవిందయ్య దొడ్డి గ్రామంలో ఈ యొక్క కార్యక్రమాన్ని సోమవారం సిబ్బంది కార్యక్రమాన్ని మొదలు పెట్టనుందని పత్రికాముఖంగా తెలియజేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెలే కాలవ

**రాయదుర్గం టౌన్ (జూన్ 15) ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మనసున్న నేత అని రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. పేదలు, దిగువ మధ్య తరగతి వర్గాల వైద్య సేవలకు ఆర్థిక చేయూతనిస్తూ ఆదుకొంటున్నారని కొనియాడారు. రాయదుర్గం పట్టణంలోని ఎమ్మెల్యే ఇంట్లో 46మందికి సీ.ఎం.ఆర్.ఎఫ్ కింద మంజూరైన రు.24లక్షల చెక్కులు ఆదివారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఏ కష్టం వచ్చినా ఆదుకోవటానికి తానున్నాన్నంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందిస్తారన్నారు. అలాంటి వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉండటం రాష్ట్ర ప్రజానీకం చేసుకొన్న గొప్ప అదృష్టమని వెల్లడించారు. అత్యవసర పరిస్థితుల్లో అనేకమంది అప్పులు చేసుకుని మరీ వైద్యం చేసుకొంటునారన్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో సతమతమవుతున్న అలాంటి వారికి ప్రభుత్వం తరపున ఉడతాభక్తిగా ఆర్థిక చేయుతనందించటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. 2014-19మధ్యన వందలాది మందికి సీ.ఎం.ఆర్.ఎఫ్ కింద దాదాపు రూ.కోటి పంపిణీ చేశామన్నారు. తిరిగి ఈ ఏడాది కూడా వైద్య సేవల నిమిత్తం ఆర్థిక సాయం తమ చేతుల మీదుగా అందిస్తుండటం ఎంతో సంతృప్తిని ఇస్తోందన్నారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకొన్నప్పుడు జీవిత కాలం వారంతా గుర్తు పెట్టుకొంటారన్నారు. పేదల కోసం మానవతా దృక్పథంతో ఈ పథకాన్ని కొనసాగిస్తున్న చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాయదుర్గం పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్లు బలరామి రెడ్డి, లాలేప్ప, కురుబ హనుమంతు, రాష్ట్ర ఆర్యవైశ్య, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్లు నాగల్లీ రాజు, పురుషోత్తం, మాజీ చేనేత కార్పొరేషన్ డైరెక్టర్ టి. హనుమంతు, క్లస్టర్ ఇంచార్జి మోహన్ రెడ్డి, కేశవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విందుకు హాజరైన మాజీ ఎమ్మెల్యే



కాటమకుంటకు వచ్చిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డితో గ్రామస్తులు

**బత్తలపల్లి, జూన్ 15 ప్రభాతవార్త**

మండలంలోని కాటమకుంట గ్రామంలో వైఎస్సార్సీపీ నాయకుడు ఏర్పాటు చేసిన విందుకు ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. ఆదివారం గ్రామానికి చెందిన బయపరెడ్డి ఇంటి దేవుడు భైరవునికి మూగ జీవాలను బలి ఇచ్చి గ్రామంలో విందు ఏర్పాటు చేశారు. విందుకు మండలంలోని వైఎస్సార్సీపీ నేతలు, కార్యకర్తలను ఆహ్వానించారు. గ్రామానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి ఘన స్వాగతం పలికారు. గ్రామస్తులతో ఆప్యాయంగా మాట్లాడి వారి సాధకబాధలను అడిగి తెలుసుకున్నారు. అందరినీ ఆప్యాయంగా పలకరించారు. కొందరు సెల్ఫీల కోసం ఎగబడగా వారితో సెల్ఫీలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బత్తలపల్లి, ముదిగుబ్బ మండలాలకు చెందిన పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు. వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

## గ్రామీణ యువతను ప్రోత్సహించడానికి క్రికెట్ పోటీలు

- నేడే కే సి ఏల్ 2 ఫైనల్ పోటీలు

-ఉత్కంఠభరితంగా సాగిన లీగ్, సెమీ ఫైనల్స్.



జెర్సీలను అందజేస్తున్న దృశ్యం

**రాయదుర్గం జూన్ 15 ప్రభాతవార్త**

కాలవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాయదుర్గంలో నిర్వహిస్తున్న కె సి ఏల్ 2 క్రికెట్ పోటీలు ఐ పి ఏల్ పోటీలను తలపించాయి. గ్రామీణ యువతలో దాగిన క్రీడా ప్రతిభను గుర్తించేందుకు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్ సహకారంతో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు గ్రామీణుల్లో ఉత్కంట రేపాయి. భారీ షాట్ లతో బ్యాట్స్ మెన్ చెలరేగగా, అదే స్థాయిలో బౌలర్లు బంతులతో విజృంభిస్తూ ప్రేక్షకులకు కనువిందు చేశారు. 23 రోజుల పాటు వివిధ దశల్లో కొనసాగిన పోటీలు నేటితో ముగియగా రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సోమవారం జరగబోయే ఫైనల్ మ్యాచ్లో విజేత జట్టుకు రు.లక్ష నగదుతో పాటు ఎన్టిఆర్ట్రోఫీ అందచేస్తారు. రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదాణంలో జూన్ 9వ తేదీ నుండి 15వ తేదీ వరకు సెమీ ఫైనల్ జరిగాయి. ఇందులో గెలుపొందిన జట్ల మధ్య సోమవారం ఫైనల్ పోటీ జరగనుంది. నేడు జరిగే ఫైనల్ మ్యాచ్ లో ముఖ్య అతిధిగా మాంచో ఫెర్రర్, విశిష్ట అతిధులుగా ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబులు పాల్గొంటారు.

## కన్నె దీక్షపరులకు స్వామి పవిత్రతపై అవగాహన కల్పించాలి.

- గురుస్వాములకు దిశా దశ నిర్దేశనం చేసిన అయ్యప్ప స్వామి రాష్ట్ర గురు స్వాములు



అఖిలభారత అయ్యప్ప స్వామి ప్రచార సభలో ప్రసంగిస్తున్న ప్రతినిధులు

**కళ్యాణదుర్గం, జూన్ 15 ప్రభాతవార్త**

మహిమాన్వితుడైన అయ్యప్ప స్వామి దీక్షలు స్వీకరిస్తున్న కన్నె స్వాములకు శబరిమలై ఆలయ ప్రాముఖ్యతని, దీక్షల పవిత్రతను కన్నె స్వాములకు వివరించడంలో గురుస్వాములు ముఖ్య పాత్ర పోషించి, అయ్యప్ప స్వామి పవిత్రతను కాపాడటంలో గురుస్వాములు కృషి చేయాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం కళ్యాణదుర్గం పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన భవనములో అఖిలభారత అయ్యప్ప స్వామి ధర్మ ప్రచార సభ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి ధర్మ ప్రచార సభ జిల్లా అధ్యక్షులు గురుస్వామి వెంకటేశులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న గురుస్వాములు హరిప్రసాద్, బాలాంజనేయులు, జయచంద్ర, శివశంకర్, శేఖర్ ప్రసంగిస్తూ శ్రీ అయ్యప్ప స్వామి దీక్షా నియమాలను పాటించడంలో కన్నె స్వాములకు గురుస్వాములు అవగాహన కల్పించాలని, శబరిమలైలో ఇది అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణ ప్రాముఖ్యతను, మహిమలను కన్నె స్వాములకు వివరించి శ్రీ అయ్యప్ప స్వామి పుణ్యక్షేత్ర పవిత్రతను కాపాడాలని పిలుపునిచ్చారు. మనిషిలో అహాన్ని తొలగించి భక్తి భావంతో సాటి మనిషికి సహాయం చేసే మనస్తత్వాన్ని పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా శ్రీ అయ్యప్ప స్వామి ప్రచార సభ ప్రతినిధులు పాల్గొన్నారు.

03ATP15_03ATP15.qxd 15-06-2025 PM 11:56 Page 1



# కూడేరులో బిజెపి ఆధ్వర్యంలో వికసిత్ భారత సంకల్ప సభ

కూడేరు, జూన్ 15 ప్రభాతవార్త

మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం 11 సంవత్సరాల విజయో త్సవ సభను ఏర్పాటు చేశారు, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి అనంతపురం జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఓబిసి ఉపాధ్యక్షులు సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా ఆయన నాయకులను కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశంలో అవినీతి లేని సామ్రాజ్యముగా ప్రజలకు పరిపాలన అందిం చాలని పునరుద్ఘటించారు. ఆదివారం కూడేరులోని శ్రీ జోడి లింగాల సంగ మేశ్వర స్వామి దేవస్థానం ఆలయ ప్రాంగణంలో ఉన్న ఎమ్మెల్సీ కొనకొండ్ల శివరామరెడ్డి కళ్యాణ మండపం యందు బిజెపి మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేసిన వికసిత్ సంకల్ప సభా సమావేశంలో కార్యకర్తలను, నాయకులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తలపెట్టిన ఏ ప్రజా సంక్షేమ కార్యక్రమమైనా ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు మనందరం సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం దేశవ్యాప్తంగా నూట నలబై కోట్ల జనాభా కలిగిన ఇండియాలో ఉచితంగా రేషన్ బియ్యం ప్రతి రేషన్ కార్డుదారులకు సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టి 11 సంవత్సరాల సుపరిపాలన, సంకల్ప సేవ, వికసిత్ భారత్ 2047 కార్యక్రమాలను ప్రజలు ముందుకు తీసుకు వెళుతూ భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా తయారు చేయడానికి ముందు చూపుతో ప్రయాణం చేస్తుందన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అప్పుల్లో కూరుకుపోయే విధంగా విధానాలు తీసుకు వచ్చిందని, అందుకే జగన్మోహన్ రెడ్డి పార్టీని అధికారం నుండి ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించారని తెలిపారు, దేశంలో గ్రామ పంచాయితీలు అభివృద్ధి నుండి రహదారులు అభివృద్ధి వరకు, పరిశ్రమలను ప్రోత్సహించి నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అవసం మైన అన్ని చర్యలు మన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కంకణం కట్టుకుని ముందుకు వెళ్లడం జరుగుతుందని వివరించారు. భారతదేశం ప్రపంచ దేశాలలో అగ్రగామిగా నిలువాలన్నదే ప్రధానమంత్రి లక్ష్యం అని బిజెపి ప్రభుత్వం విడుదల చేసే నిధుల వల్లే దేశంలో రాష్ట్రంలోరహదారులు అభివృద్ధి, ఉచిత కుళాయిల ద్వారా తాగునీటి వసతి కల్పించడం జరుగుతోం దన్నారు. మహిళలకు అవమానాలు లేని సామ్రాజ్యం ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ప్రతి ఇంటికి మరుగుదొడ్లు నిర్మా ణం వాటి ఏర్పాటు చేసి మహి ళలకు అండగా నిలవాలని ప్రధా నమంత్రి సంకల్పించార న్నారు. ముఖ్యంగా రైతులకు సబ్సిడీ ఎరువులు, మార్కెట్ ధరలతో పాటు మార్కెట్ సౌకర్యం ఏర్పా టు చేయడంలో కీలక పాత్ర పోషించారన్నారు. ప్రజలకు ఆయుష్మాన్ భారత్ కార్డుల ద్వారా ఉచితంగా ఐదు లక్షల వరకు వైద్యం అందించే గొప్ప అవకాశం కల్పించారని ప్రధానమంత్రి పై ప్రశంసల జల్లులు కార్యకర్తలచే అర్షధ్వనాల మధ్య కురిపించారు. రైతులకు గోకుల షెడ్లు ద్వారా మూగజీవాలకు రక్షణ కల్పించే వసతి ఏర్పాటు చేయడం మహోసం కల్పమని, చేతివృత్తుల వారికి విశ్వకర్మ యోజన పథకం కింద, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐదు లక్షల వరకు సబ్సిడీ రుణాలు ఏర్పా టుచేసి బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం కల్పించారన్నారు. చట్టసభలలో మహిళలకు 33 శాతంరిజర్వేషన్లు కల్పించే విషయమై పార్లమెంటులో చట్టం చేశారని, స్థానిక సంస్థల ఎన్నికలలో మహిళలకు 50 శాతంరిజర్వేషన్ కల్పించేందుకు సిద్ధమ య్యారన్నారు. భారతదేశంలో దేశ ప్రజల కోసం అహర్నిశలు శ్రమి స్తున్న ప్రధానమంత్రి సంక్షేమ పథకాలు చాలా రకాలుగా విడుదలవుతుంటే ప్రజల్లోకి తీసుకు పోవడంలో మనం వెనకబడ్డామని, ఆ పరిస్థితి నుండి వెంటనే మేల్కొని అనంతపురం జిల్లాలో ప్రతి గ్రామంలోనూ బిజెపి ప్రభుత్వం విడుదల చేసిన నిధుల గురించి, సంక్షేమ పథకాల గురించి, ప్రజలకు అందుతున్న సహాయ సహకారాలు గురించి వివరించే కార్యక్రమం బిజెపి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయడానికి సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు ఇప్పేరు నాగరాజు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కురుగుంట మనోహర్, కిసాన్ మో ర్చా మండల అధ్యక్షులు మలోబులు, నారాయణపురం రామాం జనేయులు, మాజీ మండల అధ్యక్షుడు శివరంపేట ఆంజనేయులు, కొర్రకోడు బి.గోపాల్, కొర్రకోడు రామాంజనేయులు, కడదరకుంట మల్లికార్జున, బిజెపి దళిత మోర్చా నాయకులు ఎం.శ్రీనివాసులు, కలగళ్ల గోపాల్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ నాయక్,సోషల్ మీడియా మండల అధ్యక్షులు ఉదిరిపికొండ ఎర్రిస్వామి, మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల నుండి బిజెపి కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు కొన కొండ్ల రాజేష్, ఓబిసి ఉపాధ్యక్షులు సురేంద్ర

# ఘనంగా కాకర్ల రంగనాథ్ జన్మదిన వేడుకలు

తాడిపత్రిటౌన్, జూన్ 15 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, టిడిపి నాయకుడు కాకర్ల రంగనాథ్ జన్మదిన వేడుకలు ఆదివారం కాకర్ల బ్రదర్స్, అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. మొదట టైలర్స్ కాలనీలోని నివాసం వద్ద అభిమానులు బాణసంచ పేల్చి సంబరాలు చేసుకున్నారు. తాడిపత్రి పట్టణ పురవీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తాడిపత్రి మండలంలోని హుసేనాపురం గ్రామ సమీపంలోని కాకర్ల బ్రదర్స్ తోటలో అభిమానులకు విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దాదాపు 2 వేల మందికి పైగా కాకర్ల అభిమానులు పాల్గొని కాకర్ల రంగనాథ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.


కాకర్ల రంగనాథ్‌కు స్వీట్ తినిపిస్తున్న సోదరులు


రంగనాథ్ ఇంటి వద్ద గుమికూడిన అభిమానులు

# వ్యక్తిగత విషయాలు విమర్శించవద్దు అభివృద్ధికి సహకరించండి

## - కన్వీనర్ రాజశేఖర్ బాబు

నల్లచెరువు జూన్ 15 ప్రభాతవార్త

.మండల కేంద్రంలోని సీనియర్ టిడిపి నాయకులు బార్ బషీర్ నివాసంలో కన్వీనర్ రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో పాత్రికేయులు సమావే శం నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి నాయకులు నిన్న నిర్వహించిన సమావేశంలో టిడిపి నాయకుల పట్ల వ్యక్తిగత ఆరోపణలు చేయరాదని అభివృద్ధి చేయాల్సిన విషయంలో సహకరించి మండల అభివృద్ధికి సహకరించాలని. కూటమి ప్రభుత్వంలో ప్రజలు ఇచ్చిన హామీల మేరకు గత ప్రభుత్వం కంటే సంతోషంగా ఉన్నారని. సూపర్ సిక్స్ హామీ లను అమలు చేసిన ఘనత మా ప్రభుత్వానిదని.మండలంలో ఇప్పటికే కోట్ల రూపాయలు సీసీ రోడ్లు నిర్మించి అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచా మని. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో కదిరి నియోజవర్గంలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని. అభివృద్ధికి అవసరమైన సలహాలు ఇవ్వాలి కానీ. వ్యక్తిగత ఆరోపణలు చేయడం సరికాదన్నారు. మాజీ జెడ్పిటిసి నాగభూషణ నాయుడు మాట్లా డుతూ కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కదిరి నియోజ కవర్గంలో బలుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని. వైకాపా నాయ కులు వ్యక్తిగత విమర్శలు చేయడం తగదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు పథకాలను అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వామని ఇటీవల తల్లికి వందనం పథకాన్ని అమలుపరిచి విద్యార్థులు తల్లిదండ్రులు ఎనలేని ఆనందాన్ని చూసారని కూటమి ప్రభుత్వంపై ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు అబ్దుల్ ఖాదర్. తనకల్లు మాజీ మార్కెట్ యాడ్ వైస్ చైర్మన్ అశ్వర్త్ నాయుడు. ఎద్దుల అంజనప్ప. నాయకులు రమణారెడ్డి. దేవేంద్ర. కిరణ్ నాయుడు. రమేష్ నాయుడు. లక్ష్మీపతి నాయుడు. దేవలం వేణు. ఆదెప్ప. పులి రామచంద్ర. గిలేట్ రమణ. ఆనంద్. కరుణాకర్ నాయుడు.అంజి. కూటమి నాయకులు జెరిపిడి శంకర.గణేష్ నాయక్. లతోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు


పత్రిక సమావేశంలో మాట్లాడుతున్న తెదేపా నాయకులు

# హైదరాబాదులో జరిగే మందకృష్ణ మాదిగ సన్మాన సభకు భారీగా తరలిరండి

కూడేరు, జూన్ 15 ప్రభాతవార్త

మండల కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాటం సమితి సమీక్ష సమా వేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు వికలా ంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ఓ.పెద్దన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జూన్ 19వ తేదీన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగకు వికలాంగుల ఆత్మ బంధువు, వృద్ధులకు పెద్దకొడుకు, వితంతువులకు తోబు ట్టువు అయిన మందకృష్ణ మాదిగకు రెండుతెలుగు రాష్ట్రాల వికలాంగులు కలిసి సన్మాన సభ హైదరాబాదులో నిర్వహించడం జరుగుతుంది. కావున తెలుగు రాష్ట్రాల్లో ఉన్న దివ్యాంగ సోదరులు సన్మాన సభకు విహెచ్పిఎస్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘల నాయకులు కార్యకర్తలు సభకు భారీగా జన సమీకరణతో తరలి రావాలని పిలుపు ఇవ్వడం జరిగింది. కావున మన జిల్లాలో ఉన్న వికలాంగ సోదరులు సోదరీమణులు వేలా దిగా తరలి వస్తే వికలాం గుల ఐక్యతను చాటుకుందామని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ ంలో ఎమ్మార్పీ ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు, ఎంఎస్పి మండల అధ్యక్షులు మహేష్ యాదవ్, ఎమ్మార్పిఎస్ మం డల అధ్యక్షులు పాల ఈశ్వ రయ్య, విహెచ్పి ఎస్ మండల అధ్యక్షులు చౌలస ముద్రం శ్రీరాములు, సిద్దప్ప, జగన్నాథ్, మారెప్ప, రెడ్డెప్ప, రామాంజినేయులు తదిరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఓ.పెద్దన్న

# శ్రీఅశ్వత్థనారాయణస్వామి కి పంచామృతాభిషేకాలు


శ్రీఅశ్వత్థనారాయణస్వామికి పూజలు నిర్వహించిన దృశ్యం

పెద్దపప్పూరు, జూన్ 15 ప్రభాతవార్త

మండలంలోని చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీఅశ్వత్థనారాయణస్వామికి ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీఅశ్వత్థనారాణస్వామికి అర్చకులు పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి శ్రీఅశ్వత్థనారాయణస్వామి, శ్రీచక్రభీమలింగేశ్వరస్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# విద్యాసంస్థల యాజమాన్యాలు జాగ్రత్తలు పాటించాలి : ఎస్సై సాగర్

నార్పల జూన్ 15, ప్రభాతవార్త

స్కూల్ బస్సులు మంచి స్థితిలో ఉండాలని, స్కూల్,లో కాలేజీ లో ఎవరైనా ర్యాగింగ్ చేసిన, అమ్మాయిల మీద తప్పుడు గా ప్రవర్తించిన కఠిన చర్యలు తప్పవని నార్పల ఎస్సై సాగర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలి యజేశారు. సందర్భంగా నార్పల ఎస్సై మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల మీద ఎప్పుడూ దృష్టి ఉండాలని వారు ఏం చేస్తున్నారో శ్రద్ధ పెట్టాల న్నారు. జూన్ 12 న పాఠశాలలు, విద్యాసంస్థలు, ప్రారంభమైన సందర్భ ంగా పా ఠశాలలకు విద్యార్థులను రవాణా చేసే వాహనాలు మంచి కండిషన్‌లో ఉం డాలని, వాహనాల నిర్వహణలో నియమనిబంధనలు పాటించాలన్నారు. వాహనాల స్థితిగతులను ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలన్నారు. విద్యాసం స్థలకు విద్యార్థులను రవాణా చేస్తున్నటువంటి బస్సులు, వ్యానులు, ఆటో లు, ఇతర తరహా వాహనాలు మంచి కండిషన్ లో ఉండేలా చూసుకోవాలన్నారు. వాహనాలు నడిపే డ్రైవర్లు మంచి నైపుణ్యం కలిగి క్రమశిక్షణతో వాహనాలు నడపాలన్నారు. వాహన సామర్థ్యానికి మించి అధిక సంఖ్యలో పిల్లలను రవాణా చేయవద్ద న్నారు, మద్యం మత్తు లో మరియు అతివేగంగా వాహనాలు నడిపి నా, చట్టప రమైన కఠిన చర్యలు విధిస్తామన్నారు. రోడ్డు క్రాసింగ్‌ల వద్ద అత్యంత జాగ్రత్తగా ఉండాలని డ్రైవ ర్లను హెచ్చరించారు. పిల్లల తల్లిదండ్రులు కూడా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.


నార్పల ఎస్సై సాగర్

# ఘనంగా దండు శ్రీనివాసులు జన్మదిన వేడుకలు

శింగనమల జూన్ 15 ప్రభాతవార్త

తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయన అభిమానులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగునాడు స్టూడెంట్ పెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బండి పరశురామ్ ఆధ్వర్యంలో దండు శ్రీనివాసులు 45 పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంత రం శింగనమల మండల కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రె డ్లు, అరటిపళ్ళు పంపిణి చేసారు.అనంతరం బండి పరశురామ్ మాట్లా డుతూ దండు శ్రీనివాసులు గతంలోమండల వ్యాప్తంగా అనేక ఆర్థిక. మరియు సేవ కార్యక్రమాలు చేసారన్నారు. అటువంటి వ్యక్తి జన్మదిన వేడుక లు జరుపుకోవడం సంతోషకరమణి తెలిపారు ఇలానే దండు శ్రీనివాసులు ప్రజలకు మరెన్నో సేవా కార్యక్ర మలు చేస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థితికి ఎదగా లని. తన పుట్టిన రోజు వేడుక లు మరెన్నో జరుపు కోవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో జంగం శెట్టి నవీన్ కుమార్, దండు ప్రకాష్, కళ్ళమాడి సురేష్, బండి హరి, దాసరి నందు, నందివర్ధన్ రెడ్డి, శేషు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.


రోగులకు బ్రేడ్లు. పండ్లు పంపిణీ చేస్తున్నదృశ్యం

# ఎక్సైజ్ గెజిటెడ్ ఆఫీసర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రామ్మోహన్ రెడ్డి ఎన్నిక

అనంతపురం వైద్యం జూన్ 14 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అనంతపురం ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి. రామ్మోహన్ రెడ్డి ఎన్నికయ్యారు. ఆదివారం విజయవాడలోని హోటల్ ఇంద్రప్రస్థలో జరిగిన కార్యవర్గ సమావేశంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికలో రాష్ట్రవ్యాప్తంగా 3 ఉపాధ్యక్ష పదవులు ఉండగా 5 మంది పోటీ పాల్గొనగా వారిలో కేవలం 3 మాత్రమే ఎన్నికల్లో గెలు పొందారు. గెలుపొం దిన అభ్యర్థులు 2 సంవత్సరాలపాటు పదవీకాలంలో ఉంటారు. ఈ ఎన్నికకు ఏం. ఆదిశేషు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. నూతన కమిటీ సభ్యులను పలువురు అసోసియేషన్ సభ్యులు పుష్ప గుచ్చాలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ అసోసి యేషన్ సమస్యలపై నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.


ఏపీ ప్రొహిబిషన్ ఎక్సైజ్ గెజిటెడ్ ఆఫీసర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. రామ్మో హన్ రెడ్డి

# విందులో పాల్గొన్న రమేష్‌రెడ్డి


రమేష్‌రెడ్డికి పుష్పగుచ్చం అందచేస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, జూన్ 15 ప్రభాతవార్త

తాడిపత్రి మండలం ఇగుదూరు సమీపంలో వెలసిన శ్రీగంగమ్మ దేవాలయం వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన విందులో వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి పాల్గొన్నారు. తాడిపత్రి పట్టణానికి చెందిన వైఎల్ఎన్ గ్రాండ్ నిర్వాహకుడు లక్ష్మినారాయణయాదవ్ ఈ విందు ఏర్పాటు చేశారు. విందుకు హాజరైన రమేష్‌రెడ్డికి పుష్పగుచ్చం అందచేసి సన్మానించారు.

# II సం,,ల వికసిత భారత్ అమృత కాలపు సేవా సుపరిపాలన.


వికసిత్ భారత సంకల్ప సభకు హాజరైన భాజపా నాయకులు.

నల్లచెరువు జూన్ 15 ప్రభాతవార్త

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి 11, సంవత్సరాల వికసిత్ భారత్ అమృత కాలపు సేవా సుపరిపాలనలో భాగంగా భారతీయ జనతా పార్టీ వికసిత్ భారత్ సంకల్ప సభ కార్యక్రమం మండల అధ్యక్షులు కమ్ముల వేమనారాయణ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి. జిల్లా ఇంచార్జ్ కసెట్టి రామ్మోహన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీటి ఆంజనేయులు, జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు బార్ ఇంతియాజ్, డి రఘునాథ్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ సమీవుల్లా, వై రఘునాథ్ రెడ్డి, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షుడు మూడే గణేష్ నాయక్, జెరిపిటి శంకర్ గారు, ఇందుకూరి బయారెడ్డి, రమణ , అరిగి రెడ్డప్ప, అకులప్ప పాల్గొనడం జరిగింది .

# ప్రధాని నరేంద్రమోడి II ఏళ్ల పాలనపై మేధావుల సదస్సు

తాడిపత్రిటౌన్, జూన్ 15 ప్రభాతవార్త

భారత ప్రధాని నరేంద్రమోడి 11 ఏళ్ల పాలనపై తాడిపత్రి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఏపిఆర్ ప్యారడైజ్‌లో ఆదివారం మేధావుల సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకండ్ల రాజేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కేంద్రంలో నరేంద్రమోడి అధికారంలోకి వచ్చి ఇప్పటికి 11 సంవత్స రాలు పూర్తయ్యాయన్నారు.నరేంద్రమోడి నాయకత్వంలో వికసిత భారతదే శపు అమృతకాలం సేవా, సుపరిపాలన, పేదల సంక్షేమానికి 11 సంవత్స రాలు. రైతు సంక్షేమమే దేశ సంక్షేమం అని భావించిన ప్రధానమంత్రి నరేంద్రమోడి బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి అధిక ప్రాధా న్యత ఇస్తూ వచ్చారన్నారు. 2013-14లో 21,930 కోట్లు, 2024-25లో 1.27 లక్షల కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి 11 ఏళ్ల సుపరిపాలనలో 1.76 లక్షల స్టార్టప్‌ల ద్వారా 17.6 లక్షల ఉద్యోగ కల్పన కొత్తగా 8 ఐఐఎం, 7 ఐఐటి, 23 ఎయిమ్స్ 570 నూతన యూని వర్సిటీలు ఏర్పాటు పిఎం స్కిల్ డెవలప్మెంట్ ద్వారా 1.42 లక్షల యువతకు శిక్షణ, పిఎం రోజ్ గార్ మేళా ద్వారా 10 లక్షల ఉద్యోగాలు నూతన విద్యా విధానం 2020లో 10 వేల ఆటల్ టింకరింగ్ ల్యాబ్స్ ఏర్పాటు, ప్రతి నెల ఒక కొత్త యూనికాన్ ఏర్పాటు పారా ఒలింపిక్స్‌లో 19 పతకాలు ఖేలో ఇండియా ద్వారా 27,500 మంది క్రీడాకారులకు సహకారం అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అధికార ప్రతినిధి కడప జిల్లా ఇన్చార్జ్ దిద్దికుంట వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ రక్షణ రంగంలో ప్రపంచం మొత్తం నిద్రపోయే విధంగా మన దేశ రక్షణ వ్యవస్థ పటిష్టంగా తయారు చేయడం జరిగిం దన్నారు. 2047 మిక్షిత్ భారత లక్ష్యంగా ప్రజల సంక్షేమమే ధ్యేయంగా మోడి సుపరిపాలన సాగుతోందని ఆయన పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఇన్‌చార్జ్ జంగంరెడ్డి అంకాల్‌రెడ్డి, పెన్నవర్ల సం ఘం అధ్యక్షులు ప్రసాద్‌రెడ్డి, వాసవి మహిళా మండలి సభ్యురాలు భూమా నాగరాగిణి, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు గంగరాజు, శ్రీవాణి విద్యా సంస్థల కరస్పాండెంట్ నీలకంఠ, ఎంఆర్‌పిఎస్ పుల్లయ్య, వివిధ కుల సం ఘాల పెద్దలు, తాడిపత్రి అసెంబ్లీ కన్వీనర్ రంగనాథ్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సింగరి లక్ష్మినారాయణ, జిల్లా చేనేత విభాగం జిల్లా కన్వీనర్ నారాయ ణస్వామి, జిల్లా గ్రంథాలయ కన్వీనర్ పోతుల గంగాధర్‌యాదవ్, బిజెవైఎం పృథ్వీనాథ్‌రెడ్డి, బిజెపి పూర్వ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు, తాడిపత్రి పట్టణ అధ్యక్షులు కృష్ణమోహన్‌రాజు, రూరల్ అధ్యక్షులు శేషానం ద్‌రెడ్డి, తదితర బిజెపి కార్యకర్తలు, ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు

# వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే జె.సి



: వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే జె.సి

తాడిపత్రిటౌన్, జూన్ 15 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని షాదీఖానాలో ఆదివారం జరిగిన వివాహ వేడుకకు ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఆయన వెంట పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

# మద్యం మత్తులో వ్యక్తి మృతి

అనంతపురం కలెక్టరేట్, జూన్ 15 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రామకృష్ణ (49) అనే వ్యక్తి మద్యం మత్తులో మృతి చెందినట్లు త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ సిఐ శాంతిలాల్ తెలిపారు. సిఐ తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. రామకృష్ణ నగరంలోని పల్లె రఘునాథరెడ్డి కళాశాలలో వాచ్‌మెన్‌గా పనిచేస్తుండేవాడన్నారు. రామకృష్ణ భార్య శివమ్మ బావ కోలన్న, రామకృష్ణ కలిసి డ్యూటీకి వెళ్లారని, మార్గమధ్యంలో ఇందిరానగర్‌కు చెందిన మహబూబ్‌బాషతో కలిసి రామకృష్ణ, కోలన్నలు కలిసి మద్యం సేవించారన్నారు. మద్యం మత్తులో వున్న రామకృష్ణ ఆదివారం ఉదయం చనిపోయినట్లు మహబూబ్‌బాష మృతిని భార్య శివమ్మకు ఫోన్ చేసి చెప్పడంతో మృతిని భార్య అక్కడికి చేరుకొని అక్కడ జరిగిన విషయంపై ఫిర్యాదు చేసినట్లు సిఐ తెలిపారు. మృతుని భార్య శివమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రిపోర్ట్ రాగానే పూర్తి వివరాలు వెలుగు చూస్తాయని సిఐ శాంతిలాల్ తెలిపారు.

**CHANGE OF NAME**

I, MOHAMMAD MUSSARATH SHAHEEN (OLDNAME) residing at Door No- 3/36, Gadang Street Penukonda, Sri Satya Sai District AP -515110, Change of my name as MOHAMMAD MUSSARATH SHAHEEN (OLD NAME) to **ANUGULA MUSSARATH SHAHEEN** (NEW NAME) hence forth My Name being called as **ANUGULA MUSSARATH SHAHEEN** for all Purposes.

# జగన్ అంటే నమ్మకం - చంద్రబాబు అంటే మోసం అన్న పుస్తకావిష్కరణ

## - వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత - వైసీపీ ఒత్తిడితోనే తల్లికి వందనం నిధులు విడుదల - వైసీపీ ఎప్పుడూ ప్రజల పక్షన పోరాడుతూనే ఉంటుంది - తల్లికీ వందనంలో తగ్గించిన రూ.2 వేలు నారావారి ట్యాక్సా - వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత

అనంతపురం సిటీ, జూన్ 15 ప్రభాతవార్త

రాష్టంలో కూటమి ప్రభుత్వంపై వైసీపీ ఒత్తిడి తీసుకురావడం వల్లనే ఈ యేడాది తల్లికి వందనం నిధులు విడుదల చేశారని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు.వైసీపీ జిల్లా కార్యాలయంలో కూటమి ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచురించిన జగన్ అంటే నమ్మకం-చంద్రబాబు అంటే మోసం పుస్తకాన్ని ఎమ్మెల్సీ మంగమ్మ,జెడ్పి ఛైర్మెన్ బోయ గిరిజమ్మ,మేయర్ వసీం లతోపాటు నేతలతో కలిసి వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్ సీఎంగా ఉన్నప్పుడు మేనిఫెస్టో ను పక్కాగా అమలు చేశామని మధ్యవర్తులు, అవినీతికి ఆస్కారం ఇవ్వకుండా ఐదేళ్లలో నేరుగా లబ్ధిదారులకు ఏకంగా రూ.2.81 లక్షల కోట్లు లబ్ధి చేకూర్చామన్నారు.అందుకు భిన్నంగా చంద్రబాబునాయుడు గతంలో అధికా రంలో ఉన్నప్పుడు ఎలాగైతే ప్రజలను మోసం చేశారో ఇప్పుడు కూడా మోసం చేస్తూనే ఉన్నారని విమర్శించారు.

గత ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్‌తో పాటు 143 హామీలు ఇచ్చారుని కేవలం సూపర్ సిక్స్ పథకాల కోసం ఏటా రూ.81 వేల కోట్లు వెచ్చించాల్సి ఉండగా ఏడాదిగా ఒక్క సూపర్ సిక్స్ హామీని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయకపో వడంతో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఏడాదిలో రూ.81 వేల కోట్లు బాకీ పడిందన్నారు.ఏడాది కాలంగా ప్రజల పక్షాన వైసీపీ నిలుస్తూ చేసిన పోరా టం కారణంగానే ఏడాది తర్వాత తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారని అది కూడా 67 లక్షల మందికి అని చెబుతున్నా వాస్తవానికి 37 లక్షల 70 వేల మందికే ఇచ్చారని పేర్కొన్నారు .వైఎస్ జగన్ హయాంలో అమ్మ ఒడి నిధుల నుంచి రూ.2 వేలు పాఠశాలల అభివృద్ధి కోసం ఇస్తే జే ట్యాక్స్ అంటూ ప్రచారం చేశారని, నేడు కూటమి ప్రభుత్వం రూ.13 వేలు మాత్రమే అందిస్తు రూ.2 వేలు తగ్గించి నది నారావారి ట్యాక్సా అని ప్రశ్నిం చా రు..అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ తల్లికి వందనం అందించాలని డిమాండ్ చేశారు.కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దోపిడీ పాలన సాగిసు_న్నారని, విచ్చలవిడిగా అవినీతి జరుగుతోందని,అన్ని ప్రాంతాల్లోనూ మద్యం, ఇసుక, మట్టి దోపిడీ సాగుతోందని,జిల్లాలోని 14 నియోజక వర్గాల్లోనూ ఇదే పరిస్థితి ఉందని ఆయన ఆరో పించారు. అనంతపురం జిల్లా కేంద్రంలో అయితే ఏకంగా మద్యం షాపుల్లోకి, బార్లలోకి వెళ్లి దౌర్జన్యం చేస్తున్నారని ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా మద్యాన్ని విక్రయిస్తు న్నారని విమర్శి చారు. అధికారంలో ఉండగా మాకు చేతనైనంత వరకు అనంతపురం నగరాన్ని ఎంతో అభివృద్ధి చేశామని నేడు ఆ పరిస్థితి లేదమీ కేవలం విమర్శ లకే పరిమితం అవుతున్నారన్నారు.కూటమి పార్టీల మోసాన్ని ప్రజలకు ఎప్పటికప్పుడు వివరిస్తూ ప్రజల పక్షాన చంద్రబాబు చేస్తున్న మోసాలు, అరాచకా లను ఎండగడుతూ హామీల అమలు కోసం పోరాడుతూనే ఉంటామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతి నిధులు, అనుబంధ సంఘాల నేతలు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



పుస్తకావిష్కరణలో వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత

# జగన్మోహన్‌రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకుందాం

## అత్యంత శక్తివంతం వైసీపీ సోషల్ మీడియా.. - కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకపాలనను ప్రజల్లోకి తీసుకెళ్ళండి - వైస్సార్సీపీ నేత మాజీ మంత్రి నియోజకవర్గం సమన్వయ కర్త డాక్టర్ శైలజనాథ్

బుక్కరాయసముద్రం జూన్ 15 ప్రభాతవార్త

జగన్మోహన్‌రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకుందాం,అత్యంత శక్తివంతం వైసీపీ సోషియల్ మీడియా,కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లండి గత వైసీపీ సంక్షేమపాలనకు ప్రస్తుత కూటమి పాలనకు తేడాను ప్రజలకు వివరించండి,కూటమి ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టండి అని వైస్సార్సీపి నేత మాజీ మంత్రి శింగనమల నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ పిలుపు నిచ్చారు.ఆదివారం శింగనమల నియోజకవర్గం సోషల్ మీడియా ఆత్మీయస మావేశం బుక్కరాయసముద్రం మం డల పరిదిలోని దయ్యాలకుంటపల్లి గ్రామంలోని వైస్సార్సీపీ కార్యాలయంలో నియోజకవర్గం ఇన్‌చారి శైలజనాథ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్బంగ ఆయన మాట్లడుతూ రాష్ట్ర అభివృద్ధి,పేదలందరికి సంక్షేమ పథకాలు అందాలన్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని 2029 లో ముఖ్యమంత్రిని చేసుకుందామని వైస్సార్సీపీ నేత పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం యొక్క అసత్య ప్రచారాలను వెంటనే ఖండించి ,సత్యాలను ప్రజలకు చేరవేయాలన్నారు.కూటమి ప్రభుత్వం అరాచకాన్ని, అవినీతిని ప్రజలకు అందని వాగ్దానాలను ప్రచారంలో హైల ైట్‌చేయాల న్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో శాంతి భద్రతలు క్షీణించాయి. మహి ళలు, బాలికలపై అత్యాచారాలు హత్యలు పెరిగాయి,ప్రభుత్వం పోలీసులు కేసులు దర్యాప్తు చేయడంలో విఫలమయ్యారు. వైస్సార్సీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి అరాచకాన్ని పెంచుతున్నారు.ఈ పరిస్థితులు రాష్ట్రంలో అరాచక పాలనకు దారితీస్తున్నాయి. ప్రజలు భద్రత, న్యాయం కోసం ఆశలు కోల్పో తున్నారు.కూటమి ప్రభు త్వం చేస్తున్న ప్రతి తప్పుడు ప్రచా రాన్ని సాక్ష్యాలతో ఖండి ంచాలి, ఈ కార్యక్రమంలో ఆయన తోపాటు సోషియల్ మీడియా ప్రతినిదులు నీలం భాస్కర్,రోటరీపురం గంగరాజు,పూల ప్రసాద్ ,వడియంపేట అంజి, దయ్యాలకుంటపల్లి కాటమయ్య,నాగరాజు,తదితిరులు పాల్గొన్నారు.



సోషియల్ మీడియా ప్రతినిధులతో డాక్టర్ శైలజనాథ్

# 46 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులు అందరూ ఒక్కచోట కలిశారు

## - ఇందుకు పొట్టి శ్రీరాములు మున్సిపల్ హైస్కూల్ వేదిక అయింది

అనంతపురం, జూన్ 15 ప్రభాతవార్త బ్యూరో

46 ఏళ్ల అనంతరం పూర్వ విద్యార్థులు మళ్లీ ఒకే వేదికపై చేరి, పాఠశాల జ్ఞాపకాలను పునఃస్మరించుకున్నారు. మునుపటి మిత్రులతో మళ్లీ కలుసుకోవడం, పాఠశాల ప్రాంగణంలో మళ్లీ అడుగుపెట్టడం, తమ జీవితా న్ని మార్చిన గురువులకు పూలతో స్వాగతం పలకడం, పాదాభివందనాలు చేయడం ఓ సానుభూతితో నిండిన దృశ్యంగా నిలిచింది. ఇది ఎక్కడో కాదు జిల్లా కేంద్రమైన అనంతపురంలోని మొదటి రో డ్డులో పొట్టి శ్రీరాములు మున్సి పల్ హైస్కూల్లో శనివారం ఈ సంఘటన చో టుచేసుకుంది. 1979 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఎంతో ఆకటు _కుంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు పండగ వాతావరణం నెలకొంది. పాత జ్ఞాపకాలు నెరవేసుకుంటూ ఆనందంగా గడపడం పూర్వ విద్యార్థుల వంతు అయింది.

ఈ సందర్భంగా నాలుగు దశాబ్దాల కిందట తమకు పాఠాలు నేర్పిన ఉపాధ్యాయులు గురువులు అయినా అయిన బి. గంగ చారి (ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్), రంగప్ప(గణిత శాస్త్ర అధ్యాపకులు), సూర్య ప్రకాష్ రావు (సోషల్ స్టడీస్ టీచర్), యూ.కృష్ణమూర్తి (ఫిజికల్ సైన్స్ టీచర్)లను సన్మానిస్తూ, పూర్వ విద్యార్థులు తమ గాఢ కృతజ్ఞతలు తెలియజేశారు. పూ ర్వ విద్యార్థులు తమ ప్రసంగామీరు బోధించిన పాఠాలే మాకు జీవిత పాఠాలయ్యాయి" అంటూ వారు స్ఫూర్తిగా నిలిచాయని గురువులకు గురు వులతో తమ అనుబంధాన్ని నెమరు వేసుకున్నారూ. ఇందులో విద్యార్థులు తమ జీవితాల్లో నేటి స్థాయికి ఎలా వచ్చారో, ఆ మార్గంలో ఈ పాఠశాలలో ఉపాధ్యాయుల భాగస్వామ్యాన్ని గురువులతో, స్నేహితులతో పంచుకున్నారు. గురువులు త ప్రసంగాల్లో తమ బోధనా యాత్రను గుర్తు చేసుకుం టూ, పూర్వ విద్యార్థులను ఆశీర్వ దిస్తూ దీవెన లు అందించారు. అనంతరం స్వర్గస్తులైన ఉపాధ్యాయులు, పూర్వ విద్యా ర్థుల జ్ఞాపకార్థంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మూర్తి (మునిసిపల్ ఆఫీస్), ఇంజినీర్ సుధాకర్ బాబు (రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజ నీర్), ఆచార్య సత్యనారాయణ, సుదర్శన్‌రెడ్డి, జహీర్, సంధాని, రాజ శేఖర్, శీన, మురళి, కృష్ణ, శ్రీనివాసరెడ్డి, ధనుంజయ తదితరులు కీలకంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





అనంతపురంలోని పొట్టి శ్రీరాములు మున్సిపల్ హై స్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం దృశ్యాలు

# హత్య కేసు నిందితుడు అరెస్ట్ : జిల్లా ఎస్పీ వి. రత్న

శ్రీ సత్య సాయి జిల్లా జూన్ 15, ప్రభాతవార్త ప్రతినిధి

ప్రియురాలు మరొకరితో చనువుగా ఉంటూ నిత్యం ఫోన్లో మాట్లాడుతుందని అనుమానం పెంచుకొని ఆమెను కడతేర్చిన ప్రియుడైన ముద్దాయిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పీ వి.రత్న తెలియజేశారు. ఆదివారంజిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ తో కలిసి జిల్లా ఎస్పీ కేసు వివరాలను వెల్లడించారు. గాండ్లపెంట మండలం సాదులవాండ్లపల్లికి చెందిన ఆంజినేయులు, సరస్వతి (35) దంప తులు విభేదాల కారణంగా కోర్టులో విడాకులకు దరఖాస్తు చేసుకున్నారని, ఆమె తన ఇద్దరు కుమా రులను తీసుకుని ఎనిమిదేళ్ల కిందట తలుపులకు వచ్చి బలిజపేటలో నివాసముంటూ కూలి పనులు చేసుకొంటూ జీవనం సాగిస్తోందన్నారు. ఈ క్రమంలో స్థానికంగా ఉండే బేల్దారి సికిందర్‌తో పరిచయం ఏర్పడిందని, అదికాస్తా వారిద్దరి మధ్య సహజీవనానికి దారితీసిందన్నారు. ముద్దాయి బేల్దారి పని చేసుకుంటూ భార్యతోపాటు, సరస్వతితో సహజీవనం కొనసాగించేవాడని, అయితే ఆమె ఇటీవల మరొకరితో చనువుగా ఫోన్లో గంటల తరబడి మాట్లాడుతోందని అనుమానం పెంచుకున్న సికిందర్, పలు మార్లు గొడవ పడినట్లు తెలియజేశారు. అప్పటి నుంచి ఇద్దరి మధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయని, ఈ ఏడాది ఏప్రిల్ 22 న పిల్లలు కదిరిలో శుభకార్యానికి వెళ్లగా, ఇదే అదనుగా భావించిన సికిందర్ ఇంట్లో ఒంటరిగా ఉన్న సరస్వతితో మరోమారు గొడవపడి.. నైలాన్ దారంతో గొంతుకు బిగించి ఊపిరాడకుండా చంపేశాడు. అదే రోజు మధ్యాహ్నం ద్విచక్రవాహనం లో తలుపుల గండి రోడ్డు సమీపంలో గల జమ్ముగడ్డవంక గడ్డ కింద పూడ్చేసి, రాళ్లు పేర్చేసినట్లు తెలియజేశారు. తనపై అనుమానం రాకుండా ఉండేందుకు సరస్వతి ఇంటికి యథావిధిగా రాకపోకలు సాగించేవాడు. నెలన్నర దాటినా తల్లి జాడ కనిపించకపోవడంతో పెద్దకు మారుడు తలుపుల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని, ఈ హత్య కేసు పై జిల్లా ఎస్పీ సీరియస్ గా తీసుకొని విచారణ చేపట్టి నిందితున్ని అరెస్టు చేయాలని పుట్టపర్తి డిఎస్పి విజ య్ కుమార్‌ని ఆదేశిం చినట్లు తెలియజేశారు. ఆదేశగా విచా రణ చేపట్టిన పోలీసులు అను మానితునిగా ఉన్న సికిం దర్ కోసం పోలీ సులు గాలింపు చర్యలు చేపట్టగా, రాజంపేట వద్ద ఉన్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు అదుపులో తీసుకు న్నం దుకు వెళ్లగా, ఈ విషయం పసిగట్టిన ముద్దాయి నేరం అంగీకరించి, వెంటనే తలుపుల తహశీల్దార్ ఎదుట లొంగిపోవడం జరిగిందన్నారు. ముద్దాయి ఇచ్చిన వాంగ్మూలం ప్రకారం, రికార్డు చేసిన తహశీల్దార్ ఎస్ఐకి ఈ కేసుకు సంబంధించిన వివరాలు, ముద్దాయిని అప్పగించారన్నారు. ప్రియురాలైన సరస్వతిని ఎలా చంపారు అన్న కోణంలో విచారణ చేపట్టారు. ముద్దాయి తన నేరాన్ని అంగీకరిస్తూ సరస్వతిని నూలు తాడుతో మెడకు బిగించి హత్య చేయడం జరిగిందన్నారు. అన ంతరం శవాన్ని తన మోటార్ బైక్ పై మూట కట్టుకొని తలుపుల గండి రోడ్డు సమీపంలో గల జమ్ము గడ్డివంక వద్ద గడ్డ కింద పూడ్చివేసినట్లు ముద్దాయి ఒప్పుకోవడం జరిగిందని తెలి పారు. హత్యకు ఉప యోగించిన పరికరాలు స్వాధీనం చేసుకోవడ ంతో పాటు ముద్దా యిని అరెస్టు చేసినట్లు ఎస్పీ గారు వెల్లడిం చారు.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, తలుపులు ఎస్సై నర్సింహులు సిబ్బంది పాల్గొన్నారు



హత్య కేసు వివరాలను వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ వి.ర త్న

# ఆరోగ్యమే మహాబాగ్యం

## - కంటిచూపు జీవిత గమ్యానికి మార్గాన్ని చూపిస్తుంది - డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు - లయన్స్‌క్లబ్ ఉచిత కంటి మెగా వైద్యశిభిరానికి విశేష స్పందన

పామిడి, జూన్ 15 ప్రభాతవార్త

ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి లయన్స్‌క్లబ్ వ్యవస్థాపక అద్యక్షులు డాక్టర్ తిరుపతినాయుడు పేర్కొన్నారు. పట్టణంలోని భావసార క్షత్రియ కళ్యాణ మండపంలో లయన్స్‌క్లబ్ ఆదివారం ఆద్వర్యంలో బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అందత్వ నివారణ సంస్థ వారు ఉచిత కంటి మెగా వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈసంద ర్భంగా డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు మాట్లాడుతూ రాజకీయా లకు అతీతంగా పేదరికాన్ని పారద్రోలటమే లక్ష్యంగా లయన్స్‌క్లబ్ సేవా కార్యక్ర మాలను చేపడుతోందన్నారు. కంటిచూపు జీవిత గమ్యానికి మార్గాన్ని చూపి స్తుందని తెలిపారు. అద్యక్షులు రఘువీర్‌రావు మాట్లాడుతూ కంటి చూపు బాగుండటం ద్వారనే ఎవరికి వారు తమ పనులను విజయ వంతంగా చేసు కోగలరని కంటిచూపు లేకుంటే జీవితం అంధకారమే అన్నారు. లయన్స్‌క్లబ్ ద్వార ఆరోగ్యం పరంగా సేవా కార్యక్రమాలను చేపడుతూ తోటి వారిని సేవా దృక్పదం వైపుగా నడిపిస్తున్నామని తెలియజేశారు. బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి కంటి వైద్యనిపుణురాలు డాక్టర్ కత్రినా గుప్తా మాట్లాడుతూ సృష్టిలో మానవ జన్మ అద్భుతమైనదని అందులో కంటిచూపు దేవుడు ఇచ్చిన వరం అంటూ ప్రతిఒక్కరూ కళ్ళను నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని కోరారు. అనంతరం డాక్టర్ కత్రినా గుప్తా కంటిచూపు మందగి ంచిన 280 మందిని పరీక్షించి అందులో 117 మందిని ఆపరేషన్లకు రెఫర్ చేశారు. కంటి పరీక్షలు చేయించుకోవటానికి వచ్చి న ప్రజలతో శ్రీ భావసార క్షత్రీయ కళ్యాణ మండపం కిటకిటలాడగా ఉచిత కంటి మెగా వైద్యశిభిరానికి విశేష స్పందన లభించినట్లైంది. లయన్స్‌క్లబ్ అద్యక్షులు రఘువీర్‌రావు కంటి పరీక్షలు చేయించుకోవటానికి వచ్చన వారందరికీ అన్నదానం చేశారు. ఈకా ర్యక్రమ ంలో లయన్స్‌క్లబ్ ఉపాద్యక్షులు పత్రా శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి జయరాం, కోశాధికారి షేక్షావలి, డైరెక్టర్లు రోషన్ జమీర్, ప్రసాద్, గంగశేఖర్, సుహాన్, బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి మేనేజర్ శివప్రసాద్, లక్ష్మి హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



వృద్దురాలిని పరీక్షిస్తున్న డాక్టర్ కత్రినాగుప్తా



వృద్దురాలిని పరీక్షిస్తున్న డాక్టర్ కత్రినాగుప్తా

# అనుమతులు లేకుండా ధర్నాలు రాస్తారోకోలు చేపట్టరాదు : జిల్లా ఎస్పీ

పుట్టపర్తి, జూన్ 15, ప్రభాతవార్త

ఏవైనా సభలు ఏర్పాటు చేసుకోవాలంటే పోలీసుల అనుమతి తప్పనిసరిగా ఉండాలని జిల్లా ఎస్పీ వి.రత్న సూచించారు. ఒక నేరం జరిగినప్పుడు అనుమతులు లేకుండా ఎటువంటి ధర్నాలు రాస్తారోకలు చేపట్టరాదని 30 యాక్ట్ అమలులో ఉంటుందని వీటిని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. మహిళలు చిన్నారులతో పాటు తల్లిదండ్రి లేని పిల్లల పట్ల ఒంటరి మహిళల పట్ల జరిగే నేరాలను అరికట్టడానికి శక్తి టీంను ఏర్పాటు చేసి చురుకుగా పనిచేసేలా చూస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన శక్తి యాప్ ను వినియోగించుకోవాలని దీనితో చాలా వరకు నేరాలను ఆపవచ్చని అందుకోసం శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకో వాలని సూచించారు.

అంతేకాకుండా శక్తి వాట్సాప్ నెంబర్, 7993485111 ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చున్నారు. ఈ నెంబర్ 24 /7 ప్రజలకు అందు బాటులో ఉంటుందన్నారు. అదేవిధంగా డయల్ 100,112,19 30,1098, నెంబర్లకు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని ఎస్పీ గారు తెలి పారు. ప్రజలు కూడా తమ ఎదుట నేరం జరుగుతున్నప్పుడు వాటిని నివారించేందుకు వీలుగా బాధ్య తగా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మహిళలు బాలికల పట్ల జరుగుతున్న అఘాయిత్యాలను అడ్డుకట్ట వే యడానికి ప్రతి పాఠశాల లు,కళాశాలలతో పాటు మరి యు హాస్టల్లో స్వీయ రక్షణ శిక్షణ( "సెల్ఫ్ డిఫెన్స్ ") కోర్సు లు అమలు చేయడం జరుగు తుందని వాటి ద్వారా బాలికలు సాహసం నమ్మకం పెంచుకొని తమని తాము రక్షించుకోవాలన్నారు. ఫోక్సో కేసుల్లో బాధితుల వివరాలు వెల్లడించకూ డదన్నారు. నేరస్తుల వివరాలను సేకరించడంలో పోలీసులకు సహకరించిన వ్యక్తుల పేర్లను గోప్యంగా ఉంచడంతో పాటు, వారికి గుర్తింపు ఇవ్వడం జరుగుతుం దన్నారు. నేర నియంత్రణ పట్ల అవగాహన కల్పించుటకు ప్రతి ఒక్కరూ సహకరించాల్సి ఉందని ఎస్పీ కోరారు.

# పెన్నా నది పరివాహ ప్రాంతంలో విచ్చలవిడిగా ఇసుక అక్రమ రవాణా

## : సిపిఎం రాష్ట్ర నాయకులు జి ఓబులు

శింగనమల జూన్ 15 ప్రభాతవార్త పెన్నానది నడి బొడ్డు లో గత నెలరోజులు గా 20 అడుగుల లోతు తో తవ్వి.వందలాది టిప్పర్ల ఇసుక తోడి అమ్ముకుంటున్నారు సిపిఎం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు ఓబులు అన్నారు.

ఆదివారం మండల పరిధిలోని నిదనవాడ గ్రామం వద్ద పెన్నా నదిలో.విచ్చల విడిగా ఇసుక తవ్వుతున్న ప్రాంతాన్ని పరిశీలించిన అఖిల పక్ష పార్టీల బృందం , ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర నాయకులు ఓబులు మాట్లాడుతు పెన్నానది నడి బొడ్డు లో గత నెలరోజులు గా 20 అడుగుల లోతుతో తవ్వి.వందలాది టిప్పర్ల ఇసుక తోడి అమ్ముకుంటున్నారు. దీని వలన రైతులకు జీవనాధారం ఉన్న నది ద్వారా వేల ఎకరాలు పొలాలకు సాగు.నీరు త్రాగు నీరు వందల గ్రామాలకు ఆగిపోతుందని ,నిదనవాడ ,చిత్ర చెడు ,గోపురా జుపల్లి ,రాచేపల్లి గ్రామాల రైతులు అఖిలపక్ష బృందానికి తెలి పారు .పేరుకు పట్ట భూములలో తవ్వినట్లు చూపిస్తూ ,పెన్నా నది.మధ్యలో జే సి బి , హిటాఛి.లతో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా తవ్వుతున్న జిల్లా అధికారులు చూసి ,చూడనట్లు పోతున్నారని ,గత వారం క్రితం అక్రమ తవ్వకాలపై గ్రామస్తులు పిర్యాదు చేసినపుడు ఇక త వ్వరని శింగనమల సిఐ. తెలిపారు.కానీ రాత్రి. వేళ లో యదేక్షగా అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయని ,ఇది వందల గ్రామాల జీవ నానికి సంబంధించి నది అని. దీనిపై అధికారులు తక్షణం స్పందించి తగు చర్యలు చేపట్టాలని కోరారు. పరిశీలన కమి టీలో సిపియం సీనియర్ నాయ కులు జి.ఓబులు ,గ్రామ టి డి పి , వైఎస్ ఆర్ నాయ కులు విశ్వనాథరెడ్డి ,గోవర్దన్ రెడ్డి, ఓబిరెడ్డి రైతు. సంఘం నాయకులు రమణ , పాల్గొన్నారు.



ఇసుక తవ్విన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సిపిఎం నాయకుల ు ఓబులు

# భట్రాజు నూతన కమిటికి ఘనంగా సన్మానం

అనంతపురం, జూన్ 15, ప్రభాతవార్త

భట్రాజుల ఉమ్మడి అనంతపురం జిల్లా నూతన కమిటీని ఘనంగా సన్మానించారు. ఆదివారం స్థానిక శారదానగర్‌లోని భట్రాజు కళ్యాణమండపంలో కమిటి సభ్యుల చేత అక్కిరాజు నాగరాజుచే ఘనంగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత జిల్లా అధ్యక్షులు యల్లమరాజు బాలజీ, సెక్రటరీగా భట్టు మనోహర్‌కుమార్, ట్రెజరర్ అక్కిరాజు మారుతీరాజు తదితర కమిటి సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించాడు. ఈ కార్యక్రమంలో భట్రాజు సంక్షేమ కులపెద్దలయిన రత్నాకరం కులశేఖర్‌రాజు, ఉపేంద్ర నారాయణరాజు, ముంగర శ్రీనివాసరాజు తదితరులను ఘనంగా సన్మానం చేసి కులస్తులకు అండగా నిలవాలని ఆకాంక్షించారు.



నూతన కమిటీని సన్మానిస్తున్న దృశ్యం

# పార్టీ కార్యకర్తల శ్రేయస్సే... జనసేన శ్రేయస్సు

## - పార్టీ క్రియాశీలక వాలంటీర్లకు కిట్లు పంపిణీ - జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ గౌతమ్ కుమార్

కూడేరు, జూన్ 15 ప్రభాతవార్త

కష్టకాలంలో పార్టీతో ఉంటూ పార్టీ విజయానికి కారణమైన క్రియాశీలక సభ్యులకు ప్రశంసా పత్రం అందజేసే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉరవకొండ నియోజకవర్గం ఇంచార్జ్ గౌతం కుమార్ విచ్చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అత్యధిక సభ్యత్వాలు చేసిన వారికి జనసేనాని తరుపున ప్రత్యేక ప్రశంస పత్రాలు ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం భగవతి ఎడమల శివరావు ఫంక్షన్ హాల్ యందు జనసేన పార్టీ కూడేరు మండల కన్వీనర్ నగేష్ ఆధ్వర్యంలో పార్టీ ప్రతినిధులు పరిశీలనలో భాగంగా క్రియాశీలక సభ్యత్వ నమోదులో ముఖ్యపాత్ర పోషించినటువంటి వాలంటీర్లకు కిట్లు పంపిణీ చేయడం జరిగిందని నియోజకవర్గ ఇన్చార్జ్ గౌతం కుమార్ విలేకరులకు తెలియజేశారు. జనసేన నాయకుల, జనసైనికుల, వీర మహిళల కుటుంబాలకు అండగా ఉండేందుకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయం అందరికీ తెలిసినదే 5 లక్షల రూపాయల జీవిత భీమా,50 వేల రూపాయల ప్రమాద భీమాకి సంబంధించిన జనసేన పార్టీ క్రియా శీలక సభ్యత్వం ఐడి కార్డులు ప్రశంసాపత్రాల్ని జనసేన సభ్యులకు కేంద్ర కార్యాలయం సూచనలు మేరకు పంపిణీ చేశామని, పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న వారి భద్రతా, భవితవ్యం ఈ మెంబర్షిప్ ద్వారా పార్టీ వారికి భరోసా నిస్తుందన్నారు.. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జ్ ఖిగౌతమ్ కుమార్‌ఖి ఆయనతోపాటు మం డల అధ్యక్షులు నగేస్, వజ్రకర రూరు మండల కన్వీనర్ అంచ నాల కేశవ్, కూడేరు మండల ఉపాధ్యక్షులు శివ, సాయి, , అనిల్,చంద్ర ,కుమార్, రాజు ,నరేష్,ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు..



: ప్రశంసా పత్రాలు కిట్లు పంపిణీ చేస్తున్న ఇన్చార్జి గౌతమ్ కుమార్

# అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలి

కూడేరు, జూన్ 15 ప్రభాతవార్త

అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలుపట్టాలు ఇవ్వాలని, సూపర్ సిక్స్ హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.కేశవరెడ్డి డిమాండ్ చేశారు.ఆదివారం కూడేరులోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ మండల కార్యదర్శి నారాయణమ్మ అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న కేశవరెడ్డి మాట్లాడుతూ..ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, నగర ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇంటి పట్టాలు ఇస్తూ ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు, ఇసుక, ఇనుము, సిమెంటు ధరలు పెరగడం వలన ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల ఇవ్వాలని కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. గ్రామ సచివాలయాల వద్ద, ఎమ్మార్వోకార్యాలయం వద్ద దశలవారీగా ఉద్యమం నడపడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం క్యాబినెట్లో ఇంటి స్థలాల పంపిణీ చేయడాని కి అంగీకారం తెలిపిందన్నారు. ఇంత వరకు ఇచ్చిన దరఖాస్తులను విచారణ చేయలేదన్నారు.తక్షణమే ఇంటి స్థలాల కోసం దరఖాస్తులు చేసుకున్నవారిని సర్వే చేసి అర్హుల జాబితాను ప్రకటించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ తాలూకా కార్యదర్శి జె మల్లికార్జున మాట్లాడుతూ.. మండలంలో ఉన్న సిపిఐ శాఖ మహాసభలు సిపిఐ 100వ సంవత్సర వార్షికోత్సవాలు ఘ నంగా నిర్వహించాలని అదే విధంగా సిపిఐ పార్టీ మండల మహాసభ జులై 10వ తేదీ నిర్వహించాలని ఈ మహాసభ పెద్ద ఎత్తున నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు పెరుగు సంగప్ప, సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు రమణ, ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు పార్వతి ప్రసాద్, సీనియర్ నాయకులు ముట్టాల శ్రీరాము లు, రమణప్ప, మండల సహా య కార్యదర్శి మలరాయుడు,రైతు సంఘం నాయకు లు ప్రసాదు, చోల సముద్రం శాఖ కార్యదర్శి భీమన్న, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి కేశవరెడ్డి

# రాత్రివేళ జిల్లాలో పోలీసుల పటిష్ట భద్రతా చర్యలు

## - జిల్లా ఎస్పి పి.జగదీష్ ఆదేశాలతో గస్తీలు, చెకింగులు ముమ్మరం

అనంతపురం కలెక్టరేట్, జూన్ 15 ప్రభాతవార్త

జిల్లా ఎస్పి పి.జగదీష్ ఆదేశాల మేరకు రాత్రి వేళ పోలీసులు జిల్లా వ్యాప్తంగా పటిష్ట గస్తీ విధులు నిర్వహిస్తున్నారు. జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ల పరిధిల్లోని భద్రత కోసం నైట్ రౌండ్స్ అధికారులు నిరంతరం బీట్ పాయింట్లను తనిఖీ చేస్తూ దేవాలయాలు, ప్రార్థన మందిరాలు, ఏటీఎం కేంద్రాలు, బ్యాంకులు, ఇతర ముఖ్య వ్యాపార సముదాయాల వద్ద సిబ్బందిని అప్రమత్తం చేస్తూ విధుల్లో నిమగ్నం చేశారు. నేరాల నియంత్రణ, అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రత్యేక శ్రద్ధ చూపుతూ భద్రతా చర్యలు చేపట్టారు. అదేవిధంగా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల తనిఖీలు చేపట్టడం, ఓపెన్ డ్రింకింగ్‌ల కట్టడిపై దృష్టి సారించడం, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించడం, వాహన రికార్డుల పరిశీలన, ప్రయాణీకుల వివరాల సేక రణ, అనుమానిత వ్యక్తుల వేలిముద్రలు తీసుకునే కార్యక్రమాల ద్వారా దొంగ తనాలు, అక్రమ రవాణా, ఇతర నేరాలను నియంత్రించడానికి కఠిన చర్యలు తీసుకుంటున్నారు.



రాత్రిపూట గస్తీ నిర్వహిస్తున్న పోలీసులు